GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 215 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 27-01-2025 | పేజీలు : 4

## ఆహ్లాదకరంగా ఎట్ హెూం

**టీ మీడియా, జనవరి 26, హైదరాబాద్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాజ్‌భవన్‌లో "ఎట్ హెూం" కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో ఎట్ హెూమ్ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, స్పీకర్ ప్రసాద్ కుమార్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, పలువురు ప్రముఖులు హాజరై వేడుకను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో విశేష కృషి చేసిన అధికారులకు, పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, సంస్కృతి, క్రీడా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు రాజ్‌భవన్ చరిత్రలో తొలిసారిగా "గవర్నర్ ఎక్సలెన్స్" 2024 పేరిట నెలకొల్పిన అవార్డులను 'ఎట్ హెూమ్' కార్యక్రమంలో అందజేశారు. ఆయా రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను దుశ్చర్ల సత్యనారాయణ, అరెకపూడి రఘు, దీప్తి జివాంజి, కృష్ణభారతి, ప్రొ. పాండురంగారావు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేషమైన సేవలు అందిస్తున్న ధ్రువాంశ్ సంస్థ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ లు అవార్డులకు ఎంపిక కాగా వాటి ప్రతినిధులు అవార్డులను అందుకున్నారు. అలాగే, ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి "స్పెషల్ లైఫ్ టైమ్ అవార్డు"ను అందుకున్నారు.



# నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలు ప్రారంభం




**-పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోండి**

**- త్వరలోనే సన్నబియ్యం**

**-సీఎం రేవంత్ రెడ్డి**

**టి మీడియా, జనవరి 26, నారాయణపేట :** తెలంగాణ రాష్ట్రంలో నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ మేరకు నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన రూ. 11.80 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. 734 మందికి రైతు భరోసా చెక్కులను రేవంత్ పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. **రైతు భరోసా డబ్బులు :** గణతంత్ర దినోత్సవం రోజున 4 సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్న రేవంత్ రెడ్డి ఏడాదికి ఎకరాకు రూ. 12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని పేర్కొన్నారు. ఇవాళ ఆదివారం కావడంతో రైతు భరోసా డబ్బులు జమకావన్న ఆయన, అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని వివరించారు. భూమి లేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని, వారి కోసం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తీసుకువచ్చామని రేవంత్ వివరించారు. కూలీ పని చేసే పేదలకు ఆ పథకం కింద రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ఒక్క సంతకంతో దేశమంతటా రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఒకే విడతలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. అలా చేసిన రాష్ట్రం మరొకటి లేదని వివరించారు. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 21 వేల కోట్లు జమ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. భూమికి, విత్తుకు ఉన్న అనుబంధం రైతుకు కాంగ్రెస్‌కు మధ్య : తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో హామీలు నెరవేర్చామని రేవంత్ రెడ్డి వివరించారు. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం రైతుకు కాంగ్రెస్‌కు మధ్య ఉందని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు ఉచిత కరెంట్‌ను మొదట అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. దేశమంతటా రైతులకు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కారేనన్నరేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం : గత దశాబ్ద కాలంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదన్న రేవంత్ రెడ్డి, పదేళ్ల కాలంలో గ్రామాల్లో ఎవరికైనా రెండు పడక గదుల ఇల్లు వచ్చిందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదలు ఇంటిని నిర్మించుకుంటే రూ. 5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లుగా వివరించారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని రేవంత్ మండిపడ్డారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తామని వెల్లడించారు. పేదలంతా ఎక్కడ ఉన్నా రేషన్ కార్డు తీసుకోవాలని కోరారుప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తోంది : గ్రామ సభల ద్వారా రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించామన్న ఆయన, గ్రామాలకు అధికారులను ఇళ్లకు పంపిస్తున్నామని వివరించారు. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లుగా వివరించారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులను తీసుకుంటుందని ఆయన వివరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుందన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనక్కి తగ్గదని పేర్కొన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారని, ఇచ్చారని వివరించారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. రూ. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిందని మండిపడ్డారు. కాళేశ్వరం కూలిపోయినా ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగిందని వివరించారు.

# ప్రతి పైసా పేదలకు పంచుతాం..

**-ఉప ముఖ్యమంత్రిమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**-ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు**

**-నాలుగు పథకాల ప్రారంభోత్సవ సభ**

**టీ మీడియా, జనవరి 26, కొణిజర్ల:** రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవగ్రామసభలోరాష్ట్రఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు. మన విధులు, జీవన విధానం, మనకు ఉన్న హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ బావ స్వేచ్ఛకు సంపూర్ణ హక్కు కలిగిస్తూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్నా మని, ఇది మన జీవన విధానమని అన్నారు. పరమ పవిత్రమైన ఈ రోజు 4 నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం క్రింద సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు. నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల వివరాలు తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా ప్రజల మధ్యలో లబ్ధిదారులను ఎంపిక



చేసామని అన్నారు. గ్రామసభలలో ప్రాథమిక జాబితాలో పేర్లు రాని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుని, వాటిని కూడా విచారించి అర్హత ఉంటే పథకాలు అమలు చేస్తామని అన్నారు. పథకాల అమలు పట్ల కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని, చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరతాయని అన్నారు. జనవరి 26న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సాచురేషన్ పద్ధతిలో పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, తమ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేసి చూపించామని, సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసామని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రణాళికలు తయారు చేశామని, ప్రభుత్వంలో అవకాశమున్న ప్రతిచోట మహిళలకు ఆదాయం లభించేలా చర్యలు చేపట్టామని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. గతంలో ఉన్న రైతుబంధు బకాయిలు కూడా ప్రజా ప్రభుత్వమే చెల్లించిందని, రైతులకు ఉచిత విద్యుత్ క్రింద విద్యుత్ సంస్థలకు 12 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రజా సంపదకు కస్టోడియన్ గా ఉంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే దానినీ వినియోగిస్తామని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరిందని, 586 కోట్లతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ చెల్లించామని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**



**టీ మీడియా, జనవరి 26, న్యూఢిల్లీ:** న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆదివారం (జనవరి 26) జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్‌తో సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈసారి రిపబ్లిక్ వేడుకలకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ముర్ము, ఇండోనేషియా ప్రెసిడెంట్ సుబియాంటో ఇరువురూ 'సాంప్రదాయ బగ్గీ'లో రావడం విశేషం. ఈ పద్ధని 40 సంవత్సరాల తర్వాత 2024లో తిరిగి అనుసరించారు. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. కర్తవ్య పథంలో జరిగిన కవాతును దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంగీత వాయిద్యాలతో కూడిన 300 మంది సాంస్కృతిక కళాకారుల బృందం 'సారే జహాన్ సే అచ్ఛా' వాయించారు. ఇక నేటి రిపబ్లిక్ వేడుకల్లో బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహించారు. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన 31 శకటాలను ఇందులో ప్రదర్శించారు. వేడుకల్లో మొట్టమొదటిసారిగా, ట్రై-సర్వీసెస్ టేబుల్‌లో సాయుధ బలగాల మధ్య ఉమ్మడి, ఏకీకరణ స్ఫూర్తిని చూపేలా 'శశక్త్ ఔర్ సురక్షిత్ భారత్' థీమ్‌తో త్రివిధ దళాల మధ్య నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్‌ను సులభతరం చేసే జాయింట్ ఆపరేషన్స్ రూమ్‌ను ప్రదర్శించనున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 29న విజయ్ చౌక్‌లో జరిగే ' బీటింగ్ రిట్రీట్ సెర్మనీ'తో గణతంత్ర దినోత్సవ వేడుకలు ముగుస్తాయి. ఈ ఏడాది కూడా ఈ సంప్రదాయాన్ని కొనసాగించనున్నారు.



## సందడిగా ఎట్ హెూమ్

**- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్**

**టీ మీడియా, జనవరి 26,విజయవాడ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన ఆతిథ్య విందు ఎట్ హెూం కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు హాజరు కావడంతో అక్కడ రాజకీయ సందడి నెలకొంది. వీరితో పాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఇతర సీనియర్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**మంత్రి నారా లోకేశ్‌తో క్రీడాకారులు :**

ఎమ్మెల్యేలలో యార్లగడ్డ వెంకటరావు, గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ప్రజా ప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీపీఐ రామకృష్ణ, వివిధ పార్టీల ముఖ్యనేతలు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. మరోవైపు క్రీడాకారులు అథ్లెట్ వై.జ్యోతి, కోనేరు హంపి తదితరులు హాజరయ్యారు. క్రీడాకారులు మంత్రి నారా లోకేశ్?తో కొద్దిసేపు మాట్లాడారు. సీఎం చంద్రబాబు దంపతులు, గవర్నర్ అబ్దుల్ నజీర్, హైకోర్టు సీజే, పవన్ కల్యాణ్ ఒకే చోట కూర్చుని ఆతిథ్యాన్ని స్వీకరించారు. గవర్నర్, సీఎం కొద్దిసేపు చర్చించుకున్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథుల వద్దకు గవర్నర్ స్వయంగా వెళ్లి పలకరించారు. 76వ గణతంత్ర దినోత్సవానికి రాజభవన్ ప్రాంగణాన్ని పూలు, లైటింగ్?తో అందంగా అలంకరించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సీఎం చంద్రబాబుతో కొద్దిసేపు చర్చించారు. ఎమ్మెల్యేలు వెనిగండ్లరాము, యార్లగడ్డ వెంకట్రావ్, మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు ఒకే చోట ఉన్న సందర్భంలో డిప్యూటీ స్పీకర్ వారి వద్దకు వెళ్లి పలకరించారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైన ఎట్ హెూం కార్యక్రమం గంటన్నరపాటు కొనసాగింది.

## కలెక్టర్ ఎమోషనల్ పోస్ట్..

**-అంతలోనే డిలేట్**




**టీ మీడియా, జనవరి 26, కరీంనగర్:** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిపై ఓ మంత్రి అసహనం వ్యక్తం చేయడంపై రాష్ట్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ మాజీ నేత బక్క జడ్సన్ జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా ఈ అంశంపై స్పందించారు. అయితే ప్రముఖుల పర్యటనలో కలెక్టర్ పమేలా సత్పతితో మంత్రి చేసిన కామెంట్స్, ఆమెను మనోవేదనకు గురి చేస్తున్నట్టుగా పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర మంత్రుల టూర్ కావడంతో అన్ని రకాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ మంత్రి శ్రీనివాస్ రెడ్డి పట్ల గన్ మెన్లు వ్యవహరించిన తీరుతో ఆయన కోపం ప్రదర్శించారు. అయితే ఆయన అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్ పై మండిపడ్డ తీరును అక్కడున్నవారిని విస్మయ పరిచింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మనోవేధనకు గురైనట్లు సమాచారం. ఈ మేరకు శనివారం ఇన్‌స్టాగ్రామ్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన మనోభావాలను షేర్ చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఇంగ్లీష్ కొటేషన్‌ను ఆమె షేర్ చేశారు. అయితే ఇంతలోనే ఏమైందో ఎమో గానీ, పోస్ట్ చేసిన కొద్ది సేపటికే డిలిట్ చేశారు. ఆ పోస్టును బట్టి గమనిస్తే మాత్రం జిల్లా కలెక్టర్ మానసికంగా వేధనకు గురువుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గన్ మెన్లు తప్పి చేసిన విషయంపై తనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు అన్నారన్న ఆవేదన చెందినట్టుగా జిల్లా కలెక్టరేట్ వర్గాలు చెప్తున్నాయి. నేను స్త్రీని అన్నింటిని తట్టుకుని అందుకు తగినట్టుగా నడుచుకుంటానన్న' ఉద్దేశ్యంతో ఆమె ఈ పోస్టు చేసి ఉంటారని అంటున్నారు. "నేను మహిళను, మంట మండగలను.. వికసించగలను.. విరుచుకపడగలను.. మంచులా గడ్డకట్టిపోగలను అవసరమైతే కరిగిపోగలను" అంటూ ఇంగ్లీష్ లో ఉన్న కొటేషన్‌ను షేర్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అయితే కొద్దిసేపటి తరువాత ఈ పోస్ట్ డిలిట్ కావడంతో ఏ కారణం చేత డిలిట్ చేశారోనన్న చర్చ కూడా జరుగుతోంది. ఇకపోతే మంత్రుల పర్యటన సందర్భంగా కరీంనగర్ జిల్లాలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులకు శ్రీముఖాలు అందాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం రాత్రి మెమోలు జారీ చేశారు. శుక్రవారం(జనవరి 24) కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ పర్యటన సందర్భంగా సమన్వయ లోపం కారణంగా ఇబ్బందులు తలెత్తాయి. ఈ సందర్భంగా సిబ్బందికి విధులు కేటాయించిన అసిస్టెంట్ కరీంనగర్ టౌన్ ఏసీపీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, డిస్ట్రిక్ యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారి, డీఆర్డీఓలకు మెమోలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి వివరణ ఇవ్వాలని ఆ మెమోలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.



## పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**టి మీడియా, జనవరి 26, పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని తుమ్మలచెరువు పంచాయతీలో ఆదివారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు హాజరై రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్ లు , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా పథకాలను తుమ్మలచెరువులో ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లును అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి స్వర్ణ, ఎంపీడీవో వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా అందజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 26, అమరచింత:**అమరచింత మండలంలోని చింతరెడ్డిపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ,రేషన్ కార్డులు పథకాలలో అర్హులైన వారికి మంజూరు పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ సంబంధిత అధికారులు , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాగణతంత్ర దినోత్సవ వేడుకలు



**టీ మీడియా, జనవరి 26, పినపాక ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పినపాక మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు,పౌరులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్థానిక అధికారులు, పలు రాజకీయ పార్టీల అధ్యక్షులు పార్టీ కార్యాలయాలలో, కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ కార్యాలయలయిన తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీఓ రామకృష్ణ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారులు, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ నాగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరంగణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ అమరుల త్యాగాలకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు,ఎంపీఓ వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, ఐకెపి ఎపిఎం జ్యోతి, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీవో స్వామి, రెవెన్యూ సిబ్బంది రమేష్ బాలకృష్ణ రోశయ్య సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,భాషీర్,కొమరం వెంకటేశ్వర్లు,తోలం అర్జున్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్ మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసు బాబు కొండేరు రాము మండల పరిధిలోని పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దశదిన కర్మ ఖండలకు చేయూత

**టీ మీడియా, జనవరి 26, వనపర్తి బ్యూరో :** గత వారం రోజుల క్రితం పెబ్బేరు మండల సుగుర్ గ్రామానికి చెందిన ఎం.డి ఫక్రుద్దీన్ అనారోగ్యంతో మరణించగా ఇటి విషయం తెలుసుకున్న ఎంఐఎం పార్టీ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ , పారగాన్ ఫూట్ వెర్ బసీద్ మృతిని కుటుంబ సభ్యులకు పరామర్శించి దశ దిన కర్మ ఖండల కార్యక్రమం కోసం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.



## మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కు ప్రశంసా పత్రం.



**టీ మీడియా.జనవరి26,చింతూరు :**చింతూరు లో గత 2 సంవత్సరాలుగా రవాణా శాఖ లో పనిచేస్తున్న వడ్లమూడి వీర వెంకట సత్యనారాయణ చౌదరి కి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంశా పత్రాన్ని చింతూరు ఐ టి డి ఎ పి ఓ అపూర్వ భరత్ అందజేశారు. ప్రభుత్వం తరపున స్థానిక ఎ పి ఆర్ స్కూల్ గ్రౌండ్ లో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ సేవలను ప్రజలకు అందించినందుకు గాను ప్రశంసా పత్రాలను అందజేశారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

### -ముఖ్య అతిథి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**టీ మీడియా ,జనవరి 26, అమరచింత :**అమరచింత మున్సిపాలిటీలో దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతంత్ర సమరయోధులు చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం 76వ గణతంత్ర దినోత్సవం గురించి మన రాజ్యాంగం గురించి స్వతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరిస్తూ ఉపాధ్యాయులు ప్రసంగం చేశారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన సొంత నిధులతో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం ఇచ్చారు. మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్ ,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ చేతుల మీదగా బహుమతులను అందజేయడం అందజేశారు. జఈ కార్యక్రమంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మండల విద్య అధికారి భాస్కర్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పరిసరి గ్రామాల ప్రముఖులు విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పతాక యాత్

### -మాజీ ఎంపీ మధు సారధ్యం




**టీ.మీడియా.జనవరి26.చింతూరు:**రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నటువంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ఐదు ప్రధానమైన సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పతాక యాత్రలు చేయడం జరుగుతుందని అందులో ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యలపై మహాసభలు చర్చించేందుకు ఈనెల 29న విలీన నాలుగు మండలాల్లో మాజీ ఎంపీ మధు సారధ్యంలో పతాక యాత్ర చేయడం జరుగుతుందని,యాత్రని నిర్వాసితులందరు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ పిలుపునిచ్చారు. చింతూరు సిపిఎం కార్యాలయంలో ముర్రం రంగమ్మ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పోలవరం నిర్వాసితుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రారంభంలో ఒకటి రెండు గ్రామాలకు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంగా ఉన్నందున నిర్వాసితులందరికీ న్యాయం చేసే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబట్టాల్సిన అవకాశం ఉన్నప్పటికీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారే తప్ప నిర్వాసితుల గురించి మాట్లాడటం లేదని అన్నారు. నిర్వాసితులు ఎంతో ఆశతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాటం చేసే దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చే దిశగా రాష్ట్ర మహాసభలలో చర్చించడం జరుగుతుందని అన్నారు. దీని కోసమై మహాసభలకు మూడు రోజులు ముందు నుండి పోలవరం ముంపు ప్రాంతాల్లో పతాకయాత్ర నిర్వహించి నిర్దిష్టంగా సమస్యలపై అధ్యయనం చేసి మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు. దాని కొరకు ఈనెల 29న బొజ్జరాయి గూడెంలో ప్రారంభమై చట్టి చింతూరు కోడేరు మీదుగా విఆర్ పురం కూనవరం ఎటపాక మండలాల మీదుగా యాత్ర సాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చింతూరులో జరిగే సభను నిర్వాసితులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యవర్గ సభ్యులు మల్లం సుబ్బమ్మ, మోట్టుమ్ రాజయ్య, మండల కమిటీ సభ్యులు మడకం చిన్నయ్య, సవలం కన్నయ్య, పత్రా రమేష్, కారం సుబ్బారావు, సోడి లెనిన్, సోడి చిన్నమ్మి, పాండు నాగార్జున, తెపల్ల లక్ష్మయ్య, మడివి రాజేష్, ఆసు గణేష్, మడకం వెంకటేష్ పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న ప్రదీప్ కుమార్




**టీ మీడియా,జనవరి 26,గోదావరిఖని :**టీజీఐసీ విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2025 అందుకున్న గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ టీజీఐసీ ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా విలేజ్ ఇన్నోవేషన్ 2025 అవార్డును అంతర్గాం మండలం,ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర, గ్రామ కార్యదర్శి సాగర్ చేతుల మీదుగా ఆదివారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ...ప్రజలకు ఉపయోగపడే కొత్త ఆవిష్కరణ చేసినందుకు నాకు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2025 రావడం సంతోషంగా ఉన్నదని,ఈ వాటర్ సైకిల్ ను ప్రజలు వివిధ రకాలుగా,వివిధ సందర్భాలలో వాడవచ్చని ముఖ్యంగా పర్యాటక రంగానికి,మత్స్యకారులకు,ప్రజల ఆరోగ్యం కోసం ఈ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని, ప్రభుత్వం వారు మాకు ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తే వాటర్ సైకిల్స్ తయారి కేంద్రం ఏర్పాటు చేసి,ఉత్పత్తి ప్రారంభించి గ్రామీణ ప్రాంత యువకులకి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు. వాటర్ సైకిల్ ఆవిష్కరణకు గాను టీజీఐసీ వారు గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్రను ఇంటింటా ఇన్నోవేటర్ మెమొంటో అందజేయడం జరిగిందని,ఎల్లంపల్లి గ్రామకార్యదర్శి సాగర్ తెలియజేశారు. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎల్లంపల్లి గ్రామ పంచాయతీ సభ్యులు,గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్,బోరె రాజ్ కుమార్,గుమ్మల కిరణ్, గుమ్మల రాజ్ కుమార్, గుమ్మల నారాయణ, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టీ మీడియా,జనవరి 26,గోదావరిఖని :**



గోదావరిఖని లోని గాంధీనగర్ ధోబి ఘాట్ వద్ద ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. రజక సంఘం ప్రధాన కార్యదర్శి మామిడి సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ హాజరై చిత్ర పటాలకు పూలమాల వేసి,జాతీయ జెండాను ఎగురావేశారు. ఈ కార్యక్రమంలో 27 డివిజన్ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్,గోదావరిఖని రజక సంఘం ఉపాధ్యక్షులు వేదిరే కొండయ్య,నడిగొట్టి పోశం,మహిళా అధ్యక్షురాలు ఇజ్జగిరి కొమురవ్వ,గూడెపు రామచందర్, మామిడి పోషం,ముక్కెర శ్రీనివాస్, శంకర్,మామిడి సదానందం,జంగపల్లి అశోక్, నడిగొట్టు రాజు,జంగపల్లి బాబు,మచ్చర్ల రవికాంత్, కొమరవెల్లి వేణు, బసవరాజు మనోజ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ వైనాల సతీష్,రజకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీతారాంపురం ప్రాథమికోన్నత

### -పాఠశాలలో గణతంత్ర దినోత్సవం.



**టీ మీడియా, జనవరి 26, దుమ్ముగూడెం:**దుమ్ముగూడెం మండలం, సీతారాంపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి, నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం 76వ గణతంత్ర దినోత్సవం గురించి మన రాజ్యాంగం గురించి స్వతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరిస్తు ప్రసంగించారు. పాఠశాల విశ్రాంత ఉపాధ్యాయుడు మోహనరావు,గణతంత్ర దినోత్సవం ప్రముఖత గురించి ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సునీత, వరలక్ష్మి, శ్రీనివాస్,చిన్నక్క మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలో పోలీస్ యాక్ట్

### -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్




**టీ మీడియా,జనవరి 26,గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 27 ఉదయం 6:00 నుండి 31 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐజీ,ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు,రాస్తారోకోలు, సభలు,సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పట్ల హర్షం




**టి మీడియా, జనవరి 26, పినపాక ప్రతినిధి:**రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యవహారాల విభాగంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసంపల్లి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలను నడిపి, తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. 1994లో ఎమ్మార్పీఎస్ ని స్థాపించి ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాన్ని ప్రారంభించి 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడు పదవులు ఆశించకుండా ప్రజల పక్షాన నిలిచారని అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ, మిర్యాల బాలకృష్ణ ,మడిపల్లి రమణయ్య, సుంచు పిచ్చయ్య, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలు

### -అందజేసిన చైర్మన్



**టీ మీడియా ,జనవరి 26 ,ఆత్మకూరు :**ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల ఐదు సంవత్సరాల సమయం అయిపోయినందున ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు మరియు వాటర్ మెన్ మున్సిపల్ సిబ్బంది 50 మందికి నూతన వస్త్రాలను అందజేసి వారికి మంచి భోజనం వసతులు కల్పించిన ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వినూత్న ఆవిష్కరణ లపై దృష్టి సారించాలి



**టీ మీడియా, జనవరి 26, వనపర్తి బ్యూరో :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. మారుతున్న కాలానుగుణంగా యువత వినూత్న ఆవిష్కరణలపై దృష్టి సారించి ముందుకు సాగాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నికల్ మైదానంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ఆయన జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను వారు శాలువాలతో పూలమాలతో గౌరవంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు ప్రశంసా పత్రాల అందించి సత్కరించారు. పలు శాఖల తరఫున రూపొందించిన శకట ఆల ప్రదర్శనను వారు తిలకించారు. మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారు ప్రదర్శించిన వినూత్న ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక ఉత్పత్తులను తయారు చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ , మున్సిపల్ చైర్మన్ , వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రావుల చేయూత



**టీ మీడియా, జనవరి 26, వనపర్తి బ్యూరో** వనపర్తి నియోజక వర్గంలో పెబ్బేరు మండలంలో శాఖపూర్ గ్రామానికి చెందిన కంకలి రమేష్ అకాల మరణం చెందడంవారి కుటుంబానికి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేయూత. కంకలి రమేష్ కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్ బిఆర్ఎస్ సీనియర్ రంగపూర్ రాజశేఖర్, సందీప్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి పంపించిన 5000 రూపాయలు రమేష్ కి కుటుంబానికి అందించడం జరిగింది. రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని వారికి అండగా ఉంటారని తెలిపారు.

## ఉత్తమ సిఐగా శివకుమార్



**టీ మీడియా ,జనవరి 26 ,ఆత్మకూరు :**వనపర్తి జిల్లా ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడని, గొడవల సందర్భంగా పోలీస్ స్టేషన్ వచ్చిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారితో ఆప్యాయంగా మాట్లాడి ఫ్రెండ్లీ పోలీస్ కు మారుపేరుగా సిఐ శివకుమార్ సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ సిఐ అవార్డు అందుకున్న ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్. వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ విధంగానే మరెన్నో ప్రశంసలు పొంది పదోన్నతులు పొందాలని పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందించారు.



## అభివృద్ధికి నోచుకోని నిరుపేదలు

### -డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**టి మీడియా,జనవరి 26, కామేపల్లి :** స్వాతంత్రం కోసం ఎందరో తమ ధన,మాన ప్రాణాల్ని సైతం లెక్కచేయక పోరాటం చేసి అమరవీరులు అయ్యారని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు. ఆదివారం పండితాపురంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల సుదీర్ఘకాలం అయినప్పటికీ నేటి వరకు పేదలకు కనీస అవసరాలైన కూడు,గూడు,గుడ్డ అందలేదని, వారి జీవితాలలో ఎలాంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్,మేక పోతుల మహేష్,ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,శీలం పుల్లయ్య,బండి ఉపేందర్,మోదుగు రాము,గుండ్ల వెంకటరత్నం,మోదుగు ఆనందరావు,గుండ్ల మన్మధరావు సాంబశివరావు,తురక బిక్షం రాయల నాగ శంకర్,మొగిలి శ్రీను, బాదావత్ నాగరాజు,బానోత్ వీరనాగులు,దాసరి వెంకన్న శీలపాక ఉపేందర్,మంద కోటేశ్వరరావు,మంద రవి,మోదుగు శ్రీను ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వారికి సదా రుణపడి ఉంటాను : బాలకృష్ణ

**టీ మీడియా, జనవరి 26, హైదరాబాద్ :** ప్రేక్షకులకు సదా రుణపడి ఉంటాను" అని అగ్ర కథానాయకుడు బాలకృష్ణ అన్నారు. సినీ రంగానికి చేసిన సేవలకుగానూ ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్‌ను ప్రకటించింది. దీనిపై బాలయ్య స్పందించారు. " నాకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికీ నా ధన్యవాదాలు. నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న తోటి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాతలకు, పంపిణీదారులకు, ఎగ్జిబిటర్లకు, కుటుంబ సభ్యులకు, యావత్ చలనచిత్ర రంగానికీ నా ధన్యవాదాలు. నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న నా అభిమానులకు, నాపై విశేష ఆదరాభిమానాలు కురిపిస్తున్న ప్రేక్షకులకు సదా రుణపడి ఉంటాను " అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మ అవార్డు గ్రహీతలందరికీ ఆయన అభినందనలు తెలియచేశారు.

